neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03 | 12 ఆదివారం, ఏప్రిల్ 2026

NEELAGIRI VARTHA TELUGU DAILY

పంటకొనుగోళ్లలో

# తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్11నీలగిరి వార్త

పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహి స్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు.

# వరంగల్ బార్ కౌన్సిల్ ఎన్నికైన అధ్యక్షుడు చకిలం ఉపేందర్ ను.

గజమాల,శాలువాతో సన్మానించిన.

గోవిందరాజుల గుట్ట అర్చకుడు వరియోగుల శ్రీనివాస స్వామి మిత్రబృందం.

నీలగిరి వార్త

శుక్రవారం జరిగిన వరంగల్ జిల్లా కోర్టు లో బార్ కౌన్సిల్ ఎన్నికలు జరిగినవి. ఈ కౌన్సిల్ ఎన్నికల్లో ప్రముఖ న్యాయవాది వరంగల్ గోవిందరాజుల గుట్ట నివాసి అయిన చకిలం ఉపేందర్ అత్యధిక మెజార్టీతో బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక గోవిందరాజుల గుట్ట అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి, ఓడపెల్లి శ్యామ్ కృష్ణ, సీనియర్ న్యాయవాది ఎర్రం శెట్టి శ్రీ రాఘవరావు మిత్ర బృందం శనివారం చకిలం ఉపేందర్ నివాసంలో శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ అర్చకులు వరియోగుల లక్ష్మణస్వామి, జగన్నాథం రామస్వామి, వరియోగుల ప్రసాద స్వామి, తోపాటు స్థానికులు బండా శ్రీనివాస్,చెన్నూరి నటరాజ్, హరిదాస్యం సురేష్, కిరణ్ కుమార్, ప్రముఖ న్యాయవాది ఓడపెల్లి శ్రీనివాసులు, జన్ను రాబర్ట్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.





# అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## -నేడు ఆయన వర్ధంతి

నీలగిరి వార్త




ఇంకొద్ది క్షణాల్లో ఈ వంతెన కూలిపోతున్నది... రైలును ఆపండి అంటూ కేకలు వేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన సునిశిత మేధావి వటటరీక్షగుండం విశ్వేశ్వరయ్య. మేం మాటలతో కాలయాపన చేశాం..మీరు నిరంతర క్రియాశూరులై నవభారత నిర్మాణా నికి కృషి చేసిన మహనీయులంటూ 1961 సెప్టెంబర్ 15న బెంగుళూరులో జరిగిన విశ్వేశ్వరయ్య శతాబ్ది వేడుకల్లో అప్పటి ప్రధాని నెహ్రూ చేత ప్రశంసలు పొందిన అపర భగీరథుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకు లు బేస్తవారపేట మండలం మోక్షగుండం గ్రామానికి చెందినవారే. శ్రీనివాసశాస్త్రి, వెంకటలక్ష్మమ్మలకు 1861 సెప్టెంబర్ 15న విశ్వేశ్వరయ్య జన్మించాడు. తల్లిదండ్రులు మోక్షగుండం గ్రామం నుంచి కర్నాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా చిక్‌బల్లాపూ ర్ సమీపంలోని ముద్దనహల్లికి వెళ్లి స్థిరపడ్డారు. ప్రాథమిక విద్య చిక్‌బల్లాపూర్‌లో సాగింది. తన 15వ ఏటనే తండ్రిని కోల్పో యిన విశ్వేశ్వరయ్య మేనమామ రామయ్య ప్రోత్సాహంతో బెంగుళూరు సెంట్రల్ కాలేజిలో 1880లో ఎంఎ లో ప్రథమస్థానంలో పాసయ్యాడు. గణితంలో ప్రతిభ కలిగిన విశ్వేశ్వరయ్యను మైసూరు రాజ్య దివాను రంగయ్య గుర్తించి ప్రభుత్వానికి సిఫారస్సు చేసి స్కాలర్‌షిప్ ఇప్పించారు. ఆ ఉపకార వేతనంతో ఆయన పూణే వెళ్లి ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. దీంతో బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పబ్లిక్ వర్క్స్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమించింది. మరుసటి ఏడాది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆంగ్లపాలకులు విశ్వేశ్వరయ్య కార్యదీక్షను గుర్తించి ప్రపంచ జలాశయాల్లో ఒక్కటైన సుక్కూర్ బరాజ్ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమించారు. దీంతో సింధూనది నీరు సుద్నోరుకు చేరేలా చేశాడు. ఆ నది నీరు వడగట్టడానికి ఒక వినూత్న విధానం రూపొందించారు. దాహరి దగ్గర నంబనది మీద సైఫన్ పద్ధతిన కట్ట నిర్మించారు. అక్కడ విశ్వేశ్వరయ్య మేధాశక్తితో ఆటో మేటిక్ గేట్లు నిర్మించి సమస్య తొలగించి అందరిని ఆశ్చర్యపరచారు. 1909లో మై సూర్ ప్రభుత్వం ఆయనను చీఫ్ ఇంజనీర్ గా నియమించింది. కృష్ణరాజసాగర్ డ్యాం డిజైన్ ఆయన ఆధ్వర్యంలోనే నిర్మాణం జరిగింది. దేశం లోనే తొలిసారిగా నీటి వృధాని అరికట్టేందుకు నూతన చర్యలను చేపట్టారు. వర్షపు నీటిని ప్రాజెక్టుల ద్వారా నిలుపుదల చేయడం, ప్రవ హించే నీటిని అనకట్టలు, ఉక్కు తలు పుల ద్వారా అరికట్టడానికి రూపకల్పన చేసి తన ఆధ్వర్యంలోనే నిర్మా ణాలు చేపట్టారు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ డ్రైనేజీ పద్ధతులకు రూప కల్పన చేసిందీ కూడా ఆయనే. ప్రముఖ ఇంజినీర్లు అయిన కె.ఎల్.రావు, జాఫర్ అలీలు కూడా ఆయన సహాయ సహకారాలు తీసుకున్న వారే. విశ్వేశ్వరయ్యకు 1948 లో మైసూర్ ప్రభుత్వం డాక్టరేట్ ఎల్.ఎల్. డి ఇచ్చి సత్కరించింది. అలాగే బాంబే, కలకత్తా, బెనారస్, అలహాబాద్ తదితర యూనివర్శిటీలు డాక్టరేట్ పురస్కారాలను అందజేశాయి. భారత ప్రభుత్వం 1955లో భారతరత్న అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించింది. ఆయన ఇండియన్ ఇరిగేషన్ కమిషన్ సభ్యులుగా, కర్నా టకలో చీఫ్ ఇంజనీరుగా అనేక బాధ్య తలను నిర్వహించి సివిల్ ఇంజనీరింగ్‌లో అప్పట్లోనే నూతన వరవడులను సృష్టించి ప్రపంచ స్థాయిలో రికార్డులు సాధించారు. ఏప్రిల్ 12న 1962 లో విశ్వేశ్వరయ్య దివంగతులయ్యారు. అయితే ఆయన పుట్టినరోజు సెప్టెంబర్ 15వ తేదీన ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నారు. ఆయన పూర్వీకులు పూజించే దేవాలయం మోక్షగుండం ముక్తేశ్వరాలయం నేటికి భక్తులతో ప్రత్యేక పూజలు అందుకుంటుంది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకుల గ్రామం మోక్షగుండం గ్రామస్థులంటే కర్నాటక రాష్ట్రంలో చాలా గౌరంగా చూస్తారు. విశ్వేశ్వరయ్య 102 సంవత్సరాలు జీవించి ఇంజనీరింగ్ రంగా నికే పితామహుడయ్యారు.

# నేడు అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం

నీలగిరి వార్త

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 12న అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తారు.యూరీ గగారిన్ అంతరిక్షంలోకి వెళ్ళిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపబడుతుంది. 1961లో ఇదే రోజున, సోవియట్ వ్యోమగామి అయిన యూరి గగారిన్, వోస్టోక్ 1 అనే అంతరిక్ష నౌకలో భూమి చుట్టూ పరిభ్రమించిన మొట్టమొదటి మానవుడిగా నిలిచారు. తద్వారా విజ్ఞాన శాస్త్రం, అన్వేషణ, మరియు విశ్వంపై మనకున్న అవగాహన గమనాన్ని శాశ్వతంగా మార్చివేశారు.మొట్టమొదటిసారిగా, ఒక వ్యక్తి భూమి పరిమితులను దాటి, అనంతమైన అంతరిక్షంలో వేలాడుతున్న నీలం మరియు తెలుపు గోళమైన ఈ గ్రహాన్ని పైనుంచి వీక్షించాడు. అతని మాటలు, “పొయెఖాలి!” (“వెళ్దాం పదండి!”), సోవియట్ యూనియన్ నియంత్రణ గదులలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించి, ఒక నూతన శకానికి నాంది పలికాయి. 1961లో యూరి గగారిన్ వోస్టాక్ 1 అంతరిక్ష విమానంలో ప్రయాణించి, వోస్టోక్-కె ప్రయోగించిన వోస్టోక్ 3 కెఎ అంతరిక్ష నౌకలో 108 నిమిషాలపాటు భూమి చుట్టూ కక్ష్యలో పరిభ్రమించాడు. అంతరిక్షయానం 50వ వార్షికోత్సవానికి కొన్నిరోజులముందు 2011, ఏప్రిల్ 11న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 65వ సెషన్‌లో ఏప్రిల్ 12వ తేదీని అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాన దినోత్సవంగా ప్రకటించింది. ఈ తీర్మానం మానవాళికి అంతరిక్ష యుగం ప్రారంభం గా గుర్తించి, సుస్థిర అభివృద్ధి మరియు అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడంలో అంతరిక్ష విజ్ఞానం మరియు సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది.1961 నుండి దాదాపు 50 దేశాలకు చెందిన 600 మందికి పైగా అంతరిక్షంలోకి ప్రయాణించారు.




# దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

- ఉత్తరాదిలో ఎంపి సీట్లు పెంచుకునే కుట్ర
- పూలే జయంతి ఉత్సవాల్లో భట్టిం

హైదరాబాద్,ఏప్రిల్11

నీలగిరి వార్త



దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపో స్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరు తో ఉత్తరాదిలో ఎంపీ స్థానా లను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగు తోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజ కీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

- మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం
- బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్,ఏప్రిల్11నీలగిరి వార్త



పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు.

# అక్రమ పీడీఎస్ బియ్యం దందా బట్టబయలు





**కోడుమూరు ఏప్రిల్11 నీలగిరి వార్త**

కర్నూలు జిల్లా, కోడుమూరు నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు సమీపంలో భారీ అక్రమ పీడీఎస్ బియ్యం దందా వెలుగులోకి రావడం సంచలనం రేపుతోంది. పేదలకు ఉచితంగా పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని కొందరు దుండగులు గోదాముల్లో గుట్టలుగా నిల్వ చేసి, ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు బయటపడింది. కొందరు గుట్టు చప్పుడు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఈ భారీ స్కాం బట్టబయలైంది. సంఘటన స్థలంలో టన్నుల కొద్దీ బియ్యం నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దందా వెనుక చిన్నచిన్న వ్యక్తులు కాదు... పెద్ద మాఫియా నెట్‌వర్క్ పని చేస్తోందని అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా... లేక అండదండలా..ఇంత భారీ స్థాయిలో అక్రమ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నా... ఇప్పటి వరకు అధికారులకు ఎలా తెలియలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొందరు అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేదల కడుపు కొట్టిన మాఫియా..!ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేసే బియ్యాన్ని అక్రమంగా దాచిపెట్టి, లాభాల కోసం ఇతర రాష్ట్రాలకు తరలించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల డిమాండ్ -- కఠిన చర్యలు తీకోండి!ఈ భారీ దందాపై వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కేసులు నమోదు చేసి మాఫియా నెట్‌వర్క్‌ను పూర్తిగా చెరిపేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా కేతిరి రాజశేఖర్ జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా కేతిరి రాజశేఖర్ వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆరూరి రాజశేఖర్ ను ఆరూరి శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేతిరి రాజశేఖర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ తెలంగాణ ఉద్యమకారులు పులి రజనీకాంత్, రామ్మూర్తి 14వ డివిజన్ లోని టిఆర్ఎస్ పార్టీతో పాటు వివిధ పార్టీలకు చెందిన డివిజన్, వివిధ కాలనీలకు చెందిన నాయకులు ఉన్నారు.



# సామాజిక ప్రజాస్వామ్యానికి మూల పురుషుడు పూలే - ఆం.ప్ర రాష్ట్ర డైరెక్టర్ టి.అంజినయ్య

**ఎమ్మిగనూరు, ఏప్రిల్11 నీలగిరి వార్త**

మహిళా విద్య,కుల వివక్ష నిర్మూలన,మరియు అణగారిన వర్గాల సాధికారత కోసం కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త పూలే. 1827లో జన్మించిన ఆయన, సత్యశోధక్ సమాజ్ స్థాపించి, సమసమాజ స్థాపనకు జీవితాంతం పోరాడారు. ఏప్రిల్ 11,1827 (మహారాష్ట్రలోని సతారా జిల్లాలో పుట్టాడు.) కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం,మహిళలు మరియు దళితుల విద్యాభివృద్ధికి కృషి చేశారు.1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు.1873లో ఆయన అణగారిన వర్గాల హక్కుల కోసం 'సత్యశోధక్ సమాజ్' (సత్య శోధకుల సమాజం) స్థాపించారు.ఆయన సామాజిక సేవకు గుర్తింపుగా,1888లో ఆయనకు "మహాత్మా" బిరుదు ఇవ్వబడింది.ఆయన గులాంగిరి,షేత్కర్యాచా అసుద్,బ్రాహ్మణంచే కసాబ్ మొదలైన పుస్తకాలు రాశారు.మరియు డా!! బి.ఆర్.అంబేద్కర్ గారు జ్యోతిబా పూలేను తన గురువుగా భావించేవారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన, ఆయన భార్య సావిత్రి బాయి పూలే గారు కూడా ఆయనతో పాటే ఎన్నో అవమానాలు పడటం జరిగింది.

కనుక ఈ రోజున, పూలే దంపతులు (జ్యోతిరావు పూలే మరియు సావిత్రీబాయి పూలే) చేసిన సామాజిక విప్లవాన్ని స్మరించుకుంటూ,అయన చివరకు కులరహిత సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ చేస్తారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ సభ్యులు మరియు వాలంటీర్లు, తదితరులు పాల్గొనడం జరిగింది.




# అణగారిన వర్గాలకు వెలుగుదీపం పూలే దండేపల్లిలో ఘన నివాళి

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో మహానీయుడు జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి ముఖ్యంగా విద్యా విస్తరణకు జీవితాన్ని అంకితం చేసిన పూలే సేవలను ఈ సందర్భంగా ఘనంగా స్మరించారు పూలే అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సామాజిక కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ముఖ్య అతిథులుగా వార్డు సభ్యులు మాచర్ల శంకర్ పామెర కిషన్ రావు కట్కూరి బాబు కామెర వెంకటరమణ కట్కూరి రాజేందర్ కుక్కముడి సురేష్ గడ్డం విష్ణువర్ధన్(న్యాయవాది) జాజాల మొగిలి గడ్డం రాజనర్సు దేవా మోహన్ వంగ కుమారస్వామి ఎలబోయిన రమేష్ హాజరయ్యారు కార్యక్రమం ప్రారంభంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వక్తలు మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల విద్య కోసం చేసిన పోరాటం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు మహిళా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే సేవలను కూడా ఈ సందర్భంగా కొనియాడారు అణగారిన వర్గాల అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని యువత పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం గ్రామంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు



# కోదాడలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే.

సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు.

రాజకీయాలకు అతీతంగా పూలే జయంతిలో పాల్గొన్న అన్ని పార్టీల నేతలు..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11**



మునగాల:సామాజిక వేత్తగా, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని పలువురు పట్టణ ప్రముఖులు అన్నారు. పూలే జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి నిర్వహణ కమిటీ కన్వీనర్ పాలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు లు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మార్పు ,అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం మహిళోద్ధరణకు ఆయన చేసిన సేవలను స్మరించారు. పూలే ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈకార్యక్రమంలో కేవీఎన్ ప్రసాద్, ఏపూరి రాజు మాదిగ, చింతాబాబు మాదిగ, సైదా నాయక్, వాల్యా నాయక్, చైతన్య నాయక్,రాజు నాయక్, ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, సంగిశెట్టి గోపాల్, గుండు పంగు రమేష్, పిడతల శ్రీను, చింతలపాటి శ్రీను,కాంపాటి శ్రీను, బాగ్దాద్, పంది తిరపయ్య, భాజాన్,మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు బి.సి.ఎస్ సి,ఎస్.టి సంఘాలనాయకులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు .

**ఎమ్మిగనూరు ఏప్రిల్11 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు పట్టణంలోని సంజీవయ్య నగర్ నందు మాల మహానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్బంగా మహాత్మా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కులవివక్ష, సామాజిక అసమానతలు, అణచివేతలను ప్రత్యక్షంగా అనుభవించి, వాటి నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. తన విద్యాభ్యాసం పూర్తిచేసుకున్న తర్వాత సమాజంలో ఉన్న అన్యాయాలపై ఆయన లోతుగా ఆలోచించి, ముఖ్యంగా విద్యలేనందు వల్ల అణగారిన వర్గాలు వెనుకబడుతున్నాయని గ్రహించి విద్యను ప్రధాన ఆయుధంగా ఎంచుకున్నారని తెలిపారు. తన సహచరి సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల కోసం దేశంలోనే తొలి పాఠశాలను స్థాపించడం ద్వారా భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేశారు. తరువాత దళితులు, పేదలు, అణగారిన వర్గాల పిల్లల కోసం అనేక పాఠశాలలను ప్రారంభించి వారికి విద్యా అవకాశాలను కల్పించారు.మహాత్మ జ్యోతిరావు పూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని, సమాజంలో విద్యా విస్తరణ, మహిళా సాధికారత, సామాజిక న్యాయం సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మాల. రాజోలప్ప, బుడుమెద్దుల రవిచంద్ర, ప్రభాకర్, వడ్డే. రాజు, కదిరికోట నరసన్న, తెలుగు. వెంకటేష్, చిన్న, కొండయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారీష్ పూజల పేరిట భారీ స్కామ్: అమాయకులే టార్గెట్‌గా 'ముఠా' దోపిడీలు!

షాద్‌నగర్ సీఎస్కే విల్లా ఘటనలో ఇద్దరి అరెస్ట్.. రూ. 6 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 11:**

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

అమాయకత్వమే పెట్టుబడిగా, గుప్త నిధులు, భారీష్ పూజల పేరుతో నిలువు దోపిడీకి పాల్పడుతున్న ఒక అంతర్రాష్ట్ర ముఠా గుట్టును షాద్‌నగర్ పోలీసులు రట్టు చేశారు. సినిమా ఫక్కీలో సాగిన ఈ దోపిడీ ఉదంతంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ ఈ కేసుకు సంబంధించిన సంచలన వివరాలను వెల్లడించారు.?ఏమిటీ భారీష్ పూజ స్కామ్??నిందితులు అమాయక ప్రజలకు గాలం వేయడంలో ఆరితేరిపోయారు. "మీరు రూ. 10 లక్షలు ఇస్తే.. పూజల ద్వారా వాటిని రూ. 30 లక్షలు చేసి ఇస్తాం" అంటూ నమ్మించడం వీరి ప్రధాన వ్యూహం. బాధితుడు మక్బూల్ భాషా కూడా ఇదే ఆశతో నిందితుల ఉచ్చులో చిక్కుకున్నాడు. పది లక్షలకు మూడు రెట్లు వస్తాయన్న ఆశతో ఈ నెల 2వ తేదీన రూ. 9 లక్షలతో షాద్‌నగర్ చేరుకున్నాడు.?ఘటన జరిగిన తీరు:?బాధితుడు షాద్‌నగర్ బస్టాండ్ చేరుకోగానే, పథకం ప్రకారం నిందితులు రామ్మోహన్, వేణు అతడిని కారులో పారడైజ్ కాలనీకి తీసుకెళ్లారు. అక్కడి నుంచి సీఎస్కే విల్లాస్‌లోని ఒక నిర్మానుష్య విల్లాకు మార్చారు. బాధితుడు తేరుకునేలోపే.. ముసుగులు ధరించిన నలుగురు వ్యక్తులు మెరుపుదాడి చేసి, మక్బూల్ భాషాను బెదిరించి రూ. 9 లక్షల బ్యాగును ఎత్తుకెళ్లారు. అనంతరం బాధితుడిని విల్లాలో నిర్బంధించి బయట నుంచి గొళ్ళెం పెట్టి పరారయ్యారు.?పోలీసుల మెరుపు దర్యాప్తు:?స్థానికుల సాయంతో బయటపడ్డ బాధితుడు పోలీసులను ఆశ్రయించగా.. డీసీపీ శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ నేతృత్వంలో సీఐ సీతారాం బృందం రంగంలోకి దిగింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను వెంబడించిన పోలీసులు, బ్రహ్మయ్య (అలియాస్ అన్నా రెడ్డి), మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు.?స్వాధీనం చేసుకున్న వస్తువులు:?నగదు: రూ. 6,00,000/- ?వాహనం: ఒక స్కోడా కారు?పరికరాలు: రెండు సెల్ ఫోన్లు?"మధు అనే వ్యక్తి ప్రధాన సూత్రధారిగా ముఠా ఏర్పడి ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నాం. త్వరలోనే వారిని కూడా పట్టుకుంటాం."--- లక్ష్మీనారాయణ, ఏసీపీ?పోలీసు బృందానికి ప్రశంసలు:?చాకచక్యంగా కేసును ఛేదించిన రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, క్రైమ్ డి.ఎస్.ఐ శివారెడ్డి, ఎస్సై శ్రీకాంత్, మరియు పోలీసు సిబ్బంది రవీందర్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్‌లను ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు. వీరికి ఉన్నతాధికారుల నుంచి రివార్డులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.?ప్రజలకు విజ్ఞప్తి: డబ్బును రెట్టింపు చేస్తామంటూ వచ్చే ఇలాంటి మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరించారు.



# పారిశుద్ధ కార్మికులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న

40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తమ విధులను సక్రమంగా నెరవేర్చడానికి తమ ఆరోగ్యం ను సైతం లెక్కచేయకుండా డివిజన్లో పారిశుద్ధ పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల మధ్య నేను నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు కార్పొరేటర్ మరుపల్ల రవి పుట్టినరోజు సందర్భంగా డివిజన్లోని ఎస్కే గౌడ్ కళాభవన్ లోని వార్డు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలలో కార్పొరేటర్ మరుపల్ల రవి కేకును కట్ చేసి నారు పారిశుద్ధ్య కార్మికులు అందరూ కార్పొరేటర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు కార్యక్రమంలో జవాన్లు కృష్ణ ఆదాం రమేష్ లతోపాటు పారీశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

సామాజిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని బిసి ఐక్యవేదిక బీసీ కులాల సంఘాల అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య కార్యాలయం వద్ద మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూలతో సత్కరించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాత్మ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర సాతారా జిల్లాలో గోవిందరావు పూలే చిన్నబాయి దంపతుల కు జన్మించారు. ఆనాటి కట్టుబాట్లకు సంస్థానా ధీశూల దౌర్జన్యాలకు భరించి బానిసత్వ పేదలు అష్ట కష్టాలుబ్రతుకుల్లో ఉన్న సమయం జ్యోతిరావు పూలే రూపంలో ఒక సామాజిక విప్లవ ఉద్యమ వీరుడు జన్మించడం గొప్ప విశేషం మహాత్మపూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కి స్వయంగా చదువు చెప్పి మహిళలకు ముఖ్యంగా ఉన్న సమస్యలపై , మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టి అందరూ ఆడపిల్లలు కూడా చదువుకునాలనీ సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి ఉపాధ్యాయ మహిళగా తీర్చిదిద్ది చదువు నేర్పించి మహిళలకు అంతవరకు చదువు అనేది లేకుండా చేసిన సంస్థానా ధీశూల బ్రిటిష్ వాళ్ల దౌర్జన్య కాండ అదే విధంగా ముస్లిం రాజులకు కూడా ఎదురు తిరిగి పోరాడి ఆడపిల్లలకు చదువు చెప్పిన ఘనత పూలే భార్య మహాత్మ పూలే కి దక్కుతుంది అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం కూడా భారతదేశంలో కులం పేరుతో మతం పేరుతో పేదరికంతో మగ్గుతున్న ప్రజలు దాన్ని ఈదుచ్చుకుంటూ ఉంటే మన నాయకులు విద్య వైద్యం రాజకీయ సామాజిక ఆర్థిక ఎలాంటి న్యాయం జరగకుండా కేవలం డబ్బున్న వాళ్ళే అధికారం ఉన్నవాళ్లే దోచుకుని దాచుకుని జీవిస్తున్నారు సామానత్వ పోరాటంలో సంఘసంస్కర్త మాత్మ జ్యోతి రావు పూలే ని జ్ఞాపకం తెచ్చుకుంటూ ఉద్యమిద్దాం, రండిపోరాటం చేద్దాం అధికారం సాధిద్దాం అన్నిటికీ నిలబడదామని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ.. భారతదేశంలో స్వతంత్రం వచ్చి ఇన్నేళ్లయిన పేద బడుగు బలహీన వర్గాలైన బహుజనులకు విద్య వైద్యం కనీస అవసరాలకులను నోచుకోలేని చేతినిండా పని కడుపునిండా అన్నం అనే సిద్ధాంతంతో ఎంతోమంది సామాజిక విప్లవకారులు ముందుకు వచ్చిన నక్సలైట్ల



రూపంలో ఉన్న పేదల కోసం పోరాడిన వాళ్ళని కూడా మట్టు పెట్టడం అనేది జరుగుతుంది కాబట్టి బహుజనులారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదర సోదరీమణులారా ముందుకు రండి మహాత్మా జ్యోతిరావు పూలే యొక్క అడుగుజాడల్లో ఆయన చూపిన దారిలో ఐక్యమత్యంగా పోరాడి ఏకమై అధికారం సాధిద్దాం మన ఓట్లు మనం వేసుకుందామని బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు సాయన్న పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం మాజీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సలహాదారు కృష్ణమోహన్ బిసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యువజన అధ్యక్షుడు కొంటూ సుమన్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ హరికృష్ణ చారి మాధవరావు ముఖ్య సలహాదారు కృష్ణమోహన్ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే యొక్క జన్మదినాన్ని గొప్పగా ఘనంగా జ్యోతిరావు పూలే జ్యోతిరావు పూలే బాటలో ఉద్యమిధం నినాదాలతో జరుపుకున్నారు కొంటూ సుమన్ తన సందేశంలో యువతకు పిలుపునిస్తూ మనకు ఈ కాలంలో కూడా జరుగుతున్న అన్యాయాలు ఎదిరించి అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుదాం అని పిలుపునివ్వడం జరిగింది.

# తాండూరు బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా శ్రీశైల్ రెడ్డి నియామకం

**తాండూరు, ఏప్రిల్ 11 నీలగిరి వార్త :**

తాండూరు బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిగా శ్రీశైల్ రెడ్డి నియామకంఅయ్యారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు శ్రీశైల్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇంచార్జిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఈ విషయం ప్రకటించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ప్రక్రియను బీఆర్ఎస్ శ్రేణులు పకడ్బందీగా జరిగేలా చూడాలని నూతన ఇంఛార్జి శ్రీశైల్ రెడ్డి అన్నారు. బోగస్ ఓట్ల తొలగింపు సజావుగా జరగడానికి, ఈ ప్రక్రియలో అధికార పార్టీ అక్రమాలు అడ్డుకోవడానికి నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్‌కూ ఒక్కొక్క బూత్ లెవెల్ ఏజెంట్ (దీూా)ను నియమించుకోవాలని టౌన్, మండల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు శ్రీశైల్ రెడ్డి సూచించారు. రెండు రోజులలో ఈ ప్రక్రియ పూర్తి చేసి, ఆ వివరాలను సంబంధిత ఎమ్మార్వోలకు, ఈఆర్వోగా వ్యవహరించే ఆర్డీవోకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, సీనియర్ నాయకులు పట్లోళ్ళ నర్సిములు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ చారి, ఉమాశంకర్, నరేందర్ గౌడ్, సిద్రాల శ్రీనివాస్, పాండురంగారెడ్డి, సలీం, రమేష్, శకుంతల, చంద్రశేఖర రెడ్డి, రాములు, ఇర్ఫాన్, వీరయ్య, సంతోష్ గౌడ్, జావేద్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కి అభినందనల వెల్లువ

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

: తెలంగాణ రాష్ట్రంకి చెందిన రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన నేపథ్యంలో ఒకటి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మనుసింగ్ ని ఎంపిక చేయగా మరో స్థానం కోసం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేశారన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ అనేక కీలక అంశాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు ప్రజా ప్రభుత్వ సలహాదారుడి గా బాధ్యతలు నిర్వహిస్తున్న వేం నరేందర్ రెడ్డి ని ఎంపిక చేసిన సందర్భంగా ఆయన తనకు పార్టీలో అత్యంత సన్నిహితులైన పార్టీ ముఖ్య నేతలతో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఎం.పి వేం నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి శేరి లింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి పాలనను గుర్తు చేసుకున్నారు. నగర ప్రజల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు అందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐఐఐటీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్నా అండర్ గ్రౌండ్ మరియు ఫ్లై ఓవర్ బ్రిడ్జి వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పనులు వేగవంతం చేస్తామని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ రాజధాని ఢిల్లీ లో మరియు పెద్దల సభలో వేం నరేందర్ రెడ్డి కీలకంగా మారుతారన్న అభిప్రాయం బలంగా వ్యక్తం చేశారు.




# ఆరోగ్య శేరిలింగంపల్లి నియోజకవర్గంగా తీర్చిదిద్దాడమే నా ధ్యేయం..

**పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని ఆర్ టి సి కాలనీలో రూ.25 లక్షల రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలు ను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్ టి సి కాలనీలో శనివారం రోజు ఓపెన్ జిమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఓపెన్ జిమ్ ద్వారా ఉదయం సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు ,పెద్దలు , వృద్ధులు జిమ్ చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగినది అని. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.రాబోయే రోజులలో మన శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీ లలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించే దిశగా అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతున్నదని , ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ విధిగా వ్యాయామలు చెయ్యటం ఎంతో అవసరమని, ఆరోగ్యం బాగుంటే మనిషి ఏదైనా సాధించగలడని, ఆరోగ్యమే మహా భాగ్యం అని, కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరమని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.హఫీజ్పెట్ డివిజన్ లో గల పార్క్ లను అన్ని రంగాలలో సుందరికరించి,అన్ని హంగులతో



,అన్నిరకాల మౌళిక వసతులతో సుందరికరించి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, వాకింగ్ ట్రాక్ నిర్మాణం ద్వారా పిల్లలకు, పెద్దలకు వాకింగ్ చేసుకోవడానికి సులభంగా ఉండి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతగానో తోడ్పడుతుంది అని , మెష్ ఏర్పాటు చేయడం జరిగినది అని, పార్క్ చుట్టూ చదును చేయడం జరిగినది, పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ,అన్ని రకాల వసతులు కలిపిస్తామని, పార్క్ లలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాత్రి గౌడ్, లక్ష్మారెడ్డి, మిరియాల ప్రీతమ్ ,యాదగిరి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవాబుపేట్ మండలంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు

**జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య**

నవాబుపేట మండల పరిధిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ.జయంతిని మండలంలో ఎంత ఘనంగా నిర్వహించారు మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ. మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం విద్య విస్తరణ మహిళా సాధికారత కోసం కృషిచేసిన చిరస్మనీయమని పేర్కొన్నారు అన్నగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు ప్రతి ఒక్కరు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశం కల్పించడమే ఆయన ఆశయమని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో. సంఘం అధ్యక్షులు ఆనందం దళిత అవార్డు గ్రహీత శివరాజు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. గుట్ట కింది రవికుమార్., నవాబు పేట్ సర్పంచ్ గాజులగూడెం నరసింహారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ కర్ణం రఘు, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సామ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, అంబేద్కర్ సంఘం నాయకులు నింగి జానీ, శ్రీకాంత్, చిట్టి గీతా దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొని ఘన నివాళు లర్పించారు.



# విలేకరులతో మాట్లాడుతున్న ఏటుకూరి రామారావు


**నేడే నెలనెలా ఉచిత వైద్య శిబిరం**

**100 రూపాయలకే బీపీ షుగర్ గ్యాస్ట్రిక్ మందులు**

**ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు .**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల నెలా వైద్య శిబిరంలో భాగంగా నేడు స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో 40వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు తెలిపారు శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సీ భారవి ఎంబిబిఎస్ ఎండి డిఎం (జీర్ణకోశ వ్యాధి నిపుణులు), డాక్టర్ పయ్యావుల కిషోర్ కుమార్ ఎంబిబిఎస్, ఎండి, డిప (ప్రముఖ వైద్య నిపుణులు), డాక్టర్ జయశ్రీ అడపా ఎంబిబిఎస్, ఎమ్మెస్, ఆప్తమాలజీ, (కంటి వైద్య నిపుణులు), డాక్టర్ పి సుబ్బారావు ప్రముఖ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. బీపీ, షుగర్, జీర్ణకోశ సంబంధిత వ్యాధుల సమస్యలతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడ వైద్య సేవలను ఉచితంగా అందిస్తారన్నారు. బీపీ, షుగర్, గ్యాస్టిక్ వ్యాధులకు సంబంధించి నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందిస్తామన్నారు. షుగర్ టెస్ట్ ముందుగా చేయించుకొని వస్తే వెంటనే మందులు తీసుకోవచ్చన్నారు. వైద్యసేవలు అవసరం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి పాల్గొన్నారు...



# మొక్కజొన్న కేంద్రాలు పెంచాలి: చావా కిరణ్..

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కమిటీ తో మూటాపురం గ్రామంలో ఉన్న మొక్కజొన్న కేంద్రాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, మొక్కజొన్న రైతుల వద్ద ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ లేదని అన్నారు, అంతేకాక వరి కేంద్రాలు పెంచాలి అని, యాసంగి బోనస్ తక్షణం విడుదల చేయాలని కోరారు, పాలేరు అసెంబ్లీ నుంచి పోటీ చేసి గెలిచిన మంత్రి స్పందించాలని , ప్రజా ప్రభుత్వం అంటున్న ఈ ఈ ప్రభుత్వనీకీ రానున్న రోజుల్లో తెలంగాణలో ప్రజలు తీవ్రమైన వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు, రైతుల ఉసురు తగలకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవి కుమార్, బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామక్రిష్ణ, నాయకులు కట్టా అప్పారావు,సూరేపల్లి జ్ఞానరత్నం సయ్యద్ మోహినుద్దీన్ పుట్టా సత్యనారాయణ, మూడు రమేష్, బానోతు శ్రీనివాసరావు మరియు రైతులు ఏలూరు రామారావు చావా హరి, బాగా మురళి, భాష నెహ్రూ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..



# ఆర్ బి రాథోడ్ కు ఘన సన్మానం

ఆర్.బి రాథోడ్ ఎన్ హెచ్ ఆర్ సి కోసం చేస్తున్న కృషి వెలకట్టలేనిది

మానవత్వపు పరిమళాలను విరజల్లుతున్న ఆర్.బి రాథోడ్

అనగారినవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆర్.బి రాథోడ్

దేవరకొండ నీలగిరి వార్త

మహాత్మ జ్యోతిరావు బాపు పూలే జన్మదినం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా రంగంలో సుదీర్ఘకాలం గా మానవ హక్కుల కోసం పనిచేస్తున్న నిగర్వి నిస్వార్ధపరుడు వెనుకబడినటువంటి కులాలకు చెంది పట్టణానికి చెందిన జాతీయ మానవ హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ ను బీసీ సంఘం నాయకుడు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మానవ హక్కులను కాపాడడం కోసం తానే సైతం గొప్ప సంకల్పాన్ని తీసుకొని ఇప్పటికే దేవరకొండ నియోజకవర్గం లో వందలాదిగా ఎన్ హెచ్ ఆర్ సి సైనికులను తయారు చేయడం జరిగిందని తద్వారా ప్రజల హక్కులకు భంగం కలిగిస్తే ఆర్.బి రాథోడ్, ఎన్ హెచ్ ఆర్ సి తో ముందుంటాడని తెలిపారు. మహాత్మజ్యోతిరావు బాపు పులే చూపిన గొప్ప ఆదర్శ లను సమాజం ఎన్నటికీ మర్చిపోలేదని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపారం అని తెలిపారు.అనగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాంతానికి మానవ హక్కుల ఉల్లంఘన కోసం పనిచేస్తున్న గొప్ప వ్యక్తి ఆర్.బిరాథోడ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఆర్టీసీ డిపోలో జ్యోతి బాబు పులే జన్మదిన వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిరావు బాబు పూలే అని దేవరకొండ ఆర్టిసి డిపో మేనేజర్ విజయ కుమారి అన్నారు. శనివారం దేవరకొండ డిపో లో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ విజయ కుమారి మాట్లాడుతూ మహిళల కొరకు అతను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ సైదులు, మెకానికల్ ఫోర్ మెన్ కృష్ణయ్య ,ఎం సి టి ఐ త్రి ఏడీసీలు సెక్యూరిటీ సిబ్బంది డిపో కార్మికులు పాల్గొన్నారు .కాచరాజు మధు సేఫ్టీ వార్డెన్ దేవరకొండ తదితరులు పాల్గొన్నారు.



# బొమ్మగాని వెంకటయ్య ఆశయాలను సాధిద్దాం

గీత పనివారల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

నీలగిరి వార్త, సూర్యాపేట:

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, స్వతంత్ర సమరయోధులు, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు, సూర్యాపేట జిల్లాలో గీత పనివారల సంఘం బలోపేతం కోసం పనిచేసిన నాయకులు సూర్యాపేట పట్టణంలో సిపిఐ పార్టీని పటిష్టం చేసిన నాయకులు కామ్రేడ్ బొమ్మగాని వెంకటయ్య మూడవ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవనం లో ఆయన చిత్రపటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గీత పనివారల సంఘం గౌరవ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాని వెంకటయ్య గీత పని వారల సంఘం కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన రహస్య జీవితం గడిపారని, అనేక మందిని కమ్యూనిస్టు పార్టీ నాయకులను యోధులను తీర్చిదిద్ది ఎర్రజెండాను బలోపేతం చేశారని వారు అన్నారు. జిల్లాలో జరిగిన అనేక ఉద్యమాలలో పాల్గొని పోరాటం చేశారని అన్నారు. సూర్యాపేటలో గీత కార్మిక భవనం నిర్మాణం చేయడంలోనూ, ధర్మభిక్షం భవన నిర్మాణం చేయడంలోను ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. బొమ్మగాని వెంకటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు ఎండి పాషా, ఐత రాజు లింగయ్య, ఏ ఐ వై ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కుక్కడపు శౌరి, బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, ఎల్ఐసి వెంక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మాదక ద్రవ్యాల నియంత్రణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు ఔషద నియంత్రణ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో "మాదకద్రవ్యాల నియంత్రణ మరియు నిబంధనల బలోపేత దినోత్సవం" యొక్క ర్యాలీని అంబేద్కర్ విగ్రహం, ఖమ్మం క్రాస్ రోడ్ నుండి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంట రమణ ప్రారంభించి స్థానిక పద్మశాలి భవన్ వరకు నిర్వహించారు. అనంతరం పద్మశాలి భవన్ లో నిర్వహించిన అవగాహనా సమావేశంలో పాల్గొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు జరుపుకొనుచున్న ఆరోగ్య వారంలో అరోగ్య అవగాహనా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి సమాజాన్ని ఆరోగ్య విద్యా ప్రేరణ పెంపొందించామని ఆయన అన్నారు. నేడు మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి, అవగాహన పెంచడానికి, నివారణ చర్యలను బలపరచడానికి అన్ని ప్రభుత్వ శాఖలు, సమాజం తమ వంతు కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అందువల్లకుటుంబం మరియు సమాజం పై ప్రభావం చూపుతున్నదన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, కలిగివున్నవారు చట్టపరంగా కఠినంగా శిక్షార్హులని, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.వైద్య చికిత్సలో తన స్వీయ అనుభవంలో జరిగిన విషయం ప్రస్తావిస్తూ 6 సం. బాలుని చేతి వ్రేలు ప్రమాదంలో తెగినప్పుడు తల్లిదండ్రుల సమ్మతి మరియు సమక్షంలో తగినంత మత్తు ఇచ్చి చికిత్స చేయటం జరిగినదని, అయిననూ మత్తులో పిల్లవాడు వున్నప్పుడు తల్లిదండ్రులు బాధకు గురవటం జరిగినదని తెలియజేశారు. ఇటువంటి పరిణామాలు జరిగినప్పుడు వైద్యుల సూచనలు పాటిస్తూ మాత్రమే డ్రగ్స్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిజిఎమ్ సూపరింటెండెంట్ డా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలఅభ్యున్నతికి ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కొరకు పట్టణ ప్రాంతాలకు పంపినప్పుడు వారు ఇటువంటి దురాలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నామన్నారు. సూర్యాపేటలో మానసిక వైద్య చికిత్స కేంద్రం నిపుణులచే ఏర్పాటు చేయబడినదని, ఎటువంటి మానిక ఒత్తిడి, సంఘర్షణ వున్న వైద్య నిపుణుల సలహా, సూచనలు పాటించాలన్నారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ మాట్లాడుతూ వైద్యుని ప్రిస్క్రిప్షన్ లేకుండా ఏ మెడికల్ షాప్ మందులు ఇవ్వరాదని, యాంటీ బయాటిక్స్ వాడకం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వాడాలని, ఈ కార్యక్రమం విజయవంతగా నిర్వహణకు తోడ్పడిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈగల్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్ టెస్ట్ లో 200 పాజిటివ్ వచ్చాయని, మానసిక,కుటుంబ సమస్యల వలన కొకైన్, తంబాకు, గుట్కా డ్రగ్స్ వాటికి బానిసలవుతున్నారని, విద్యార్థిగా వున్నపుడు డ్రగ్స్ తీసుకుని తమపై కేసులు నమోదై తమ భవిష్యత్తు అగమ్యగోచరం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి వీటిలో గెలుపొందిన విద్యార్థులకుమొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా పెండెం వెంకట రమణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి, సైకియటిస్ట్ డా వివాసవన్, పట్టణ సి.ఐ వెంకన్న, వికాస్ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేశ్, డెమొ సంజీవ్ రెడ్డి, జిల్లా కెమిస్ట్ ఒ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు యమ ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు పెండెం విజయ్, ఫార్మాసూటికల్స్ అధ్యక్షుడు ముషమ్ హరి, కృష్ణమూర్తి, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రభుత్వ పారమెడికల్ కళాశాల వందన, చందన, తిరుమల, నిర్మల కళాశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలి.....

గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలోశనివారం సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గస్వేరోకార్యదర్శి గద్దల మోహన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ వేడుకలసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళు లర్పించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనివాస్, పూలమాలవేసి నివాళు లర్పించారు,ఈసందర్భంగా సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం కృషి చేశారని కొనియాడారు ఆనాటి కాలంలో బడుగు బలహీన వర్గాల వారికి వారి సతీమణి సావిత్రిబాయి పూలే మొదటి మహిళా టీచర్ గా విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు,వారి ఆశయసాధన కోసం పనిచేస్తామని అన్నారు, ఈకార్యక్రమంలో బీఎస్పీ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ మాతంగి ఏసుబాబు, రెండో వార్డ్ మెంబర్ పాతకోట్ల రమణ, కాలనీ పెద్ద మాదిగ కుడుముల వీరయ్య, మునగలేటి తిరపయ్య,పాతకోట్ల లింగయ్య, కుంభజడ శ్రీను, చిర్రా వెంకటేశ్వర్లు,బచ్చలకూరి సత్యం,





# కామ్రేడ్ జలగం సోమయ్య సంతాప సభ సందర్భంగా ఘనంగా నివాళులు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న అమరజీవి కామ్రేడ్ జలగం సోమయ్య

సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి కామ్రేడ్ మల్లు నాగార్జున రెడ్డి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11

మునగాల:తెలంగాణసాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జలగం సోమయ్య కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన ఆయన జీవితం అందరికీ ఆదర్శం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.శనివారం తాజా మాజీ సర్పంచ్ జలగం సోమయ్య సంతాప,సభ బట్టుపల్లి ఉపేందర్ అధ్యక్షతన జరిగినది.ఈసంతాప సభలో సీపీఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఈ గ్రామ మునగాల పరగణ లో దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా దున్నేవానికి భూమి కావాలని గీచే వాడికి చెట్టు కావలని ఎట్టి చాకిరీ రద్దు కావాలని వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో ఈ గ్రామనివాసి యంగలి పాపయ్య, నిజాం రజాకార్ల నెహ్రూ సైన్యాలు కాలువుకుట బయలైన వీరుడు అన్నారు. ఆ వీరుని వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఈగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజల ప్రజల పక్షాన ప్రజాసమస్యల పైన నిరంతరం నిజాయితీగా పోరాటాలు చేసిన నిర్బంధాలు జైలు జీవితాలు గడిపి ప్రజల మన్ననలను పొందిన ఆ తరంలో ఒకరైన జలగం సోమయ్య,80 ఏళ్ల వయసులో గ్రామ సర్పంచ్ గా గెలుపొంది గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేశారు. వీరి జీవితం ఈనాటి తరానికి ఆదర్శమని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈగ్రామంలో ఎర్రజెండా అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నరు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్రకమిటీసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మండలకార్యదర్శి బుర్ర శ్రీరాములు,జిల్లాకమిటీసభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీసభ్యులు మామిడి గోపయ్య,కృష్ణారెడ్డి, వి వెంకన్న, మండవ వెంకటాద్రి, వి బ్రహ్మం, రామకృష్ణారెడ్డి,శాఖకార్యదర్శులు బట్టుపల్లి సుందరయ్య, కొంపెల్లి కోటయ్య, బి సుధాకర్, బి మాధవి, బి రామ్ చరణ్, బి మంగమ్మ, గురవయ్య, మదర్, జె జేదయ్య, బి నరేష్, ఆర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






# సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు జ్యోతి రావు పూలే

**పూలే ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:**

**సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ కె సీతారామా రావు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామరావు చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంలోని యం.జి. రోడ్డు సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతి రావు పూలే 200 వ జయంతి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సీతారామా రావుతో మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత కలిసి పాల్గొని, జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సీతారామరావు మాట్లాడుతూ మహనీయుడు జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం గొప్ప గౌరవమని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణంలో పూలే కీలక పాత్ర పోషించారని ఉద్బోధించారు. ఆ కాలంలో కుల, మత భేదాలు ఉన్న పరిస్థితుల్లో సామాజిక సంస్కరణలకు పూలే శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. మొదటగా తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆ తర్వాత ఆమె ద్వారా బాలికల విద్యకు మార్గం సుగమం చేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. ఆ రోజుల్లో కుల వివక్ష కారణంగా అనేక వర్గాల ప్రజలను దేవాలయాలు, పాఠశాలల్లోకి అనుమతించని పరిస్థితులను పూలే ధైర్యంగా ఎదిరించి సమాజంలో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. అందుకే వారి జయంతిని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వారి ఆశయాలను మరోసారి స్మరించుకొని, మంచి సమాజ నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో నడవాలని




పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ మహిళల విద్య కోసం పూలే కృషి చేశారని, మొదటిగా తన సహచరికి విద్య నేర్పి తద్వారా సమాజంలో విద్య అందరికీ అందేలా కృషి చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు, డిఎస్పి ప్రసన్న కుమార్, డిటిడిఓ శంకర్, డిఎంఓ నాగేశ్వర శర్మ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహులు, ఎస్సీ వెల్ఫేర్ అధికారి కొల్లి లత, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, పెరుమాళ్ళ అన్నపూర్ణ, డాక్టర్ కృష్ణ బంటు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, వసంత సత్యనారాయణ పిల్లే, చల్లమల్ల నరసింహ, వై వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చల్లమల్ల హస్సేన్, నిద్ర సంపత్, మడిపడిగ సైదులు, కే.వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామ్మూర్తి, శ్రీకాంత్, జీడి బిక్షం, బయ్య మల్లి కార్జున్ , కోట గోపి, యాతాకుల రాజయ్య, పలు వార్డుల కౌన్సిలర్లు,జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలంటూ కోదాడ ఖమ్మం రహదారిపై ధర్నా

**ధాన్యం కొనుగోళ్ల లో ప్రభుత్వం విఫలం**

**అఖిలపక్షాల పార్టీనాయకులు రైతుసంఘాలనాయకులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11

మునగాల:కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, రైతులు శనివారం తమ్మర వద్ద కోదాడ,ఖమ్మం రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతలు కోసి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి చాలా రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఒక పక్కన కమిషన్ ఏజెంట్లు,దళారులు, మిల్లర్లు రైతుల దగ్గర తక్కువ ధరకు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రహదారిపై ధర్నా చేయడంతో ప్రయాణికులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు ప్రసాద్, కనగాల నారాయణ, దొడ్డ వెంకటయ్య, రైతులు కమతం



రాజేశ్వరరావు, వీరేపల్లి కృష్ణమూర్తి, బొమ్మ కంటి వీరబాబు, బైరాబోయిన వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నరసింహపురం గ్రామపంచాయతీలోఘనంగా మాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతివేడుకలు

**మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం నేటి యువతకు ఆదర్శం.. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11

మునగాల:మండలపరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని. ఆయనభారతీయ సామాజిక కార్యకర్త. వ్యాపారవేత్త. విప్లవకారుడని. కులవ్యతిరేక సంఘసంస్కర్తని,కులనిర్మూలన కోసం సమసమాజ స్థాపనకోసం విశేషంగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని. ఆయన భారత దేశ బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి వ్యక్తని . అలాగే వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని విద్య యొక్క విస్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త కూడా ఆయనేనని .. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1888 సంవత్సరంలోనే మహాత్మా అని బిరుదు ప్రదానం చేశారని.దేశం గర్వించదగ్గ మహోన్నతమైన.వ్యక్తిత్వం గల మహనీయుడని. కొనియాడారు, ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డ్ సభ్యులు. షేక్ అజీజ్ మియా, గ్రామపెద్దలు బొమ్మ చిన్న వెంకన్న, కారంగుల సైదులు



దళితనాయకులు రేవూరి బాబు, మీసాల రామ్మూర్తి,గ్రామస్తులు. చెర్వుపల్లి శ్రీను, వీరబోయిన వీరాస్వామి,నారయ్య, బొమ్మ అంజయ్య, శ్రీను,గుండు కరుణాకర్, రామస్వామి, వెంకీ. విజయ్,వెంకటేశ్వర్లు, రామయ్య. నాగయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుంది

నీలగిరి వార్త, సూర్యాపేట:-









ప్రతి ఒక్కరి జీవితం లో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి అన్నారు. వ్యక్తిత్వ నిర్మాణం విద్యార్థి దశలోనే జరుగుతుందని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే భాధ్యత పాఠశాలలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు తీసుకోవాలని అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్ లో జయ స్కూల్ కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను నేర్చుకోవాలని, ఆ దిశగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు నేర్పించాలని అన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ పిల్లలతో కొంత సమయం గడపాలని అన్నారు. ఇంట్లో పెద్ద వాళ్లు వుంటె చిన్న పిల్లలు ఒంటరితనం లేకుండా హుషారుగా వుంటారని అన్నారు. మన పురాణాలు, ఇతిహాసాలు నేర్పించాలని, పెద్దలను గౌరవించడం నేర్పించాలని అన్నారు. సెల్ ఫోన్ లకు పిల్లలు, పెద్దలు దూరం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ లను అందజేశారు

# సమానత్వ జ్యోతి వెలిగించిన మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా

**రేపాల గ్రామపంచాయతీలో వేడుకలు - ప్రముఖులకు సత్కారం, రోగులకు పండ్ల పంపిణీ**

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్...**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11

మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామపంచాయతీ కార్యాలయంలో మహానుభావుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేశారు.అనంతరం మాట్లాడుతూ.అణగారిన వర్గాల హక్కుల కోసం, మహిళా విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాల్సినదని పేర్కొన్నారు.జయంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అదేవిధంగా వెటర్నరీ డాక్టర్ మమత పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలి.

**బీ.సీ. సేన జాతీయకార్యదర్శి డాక్టర్ నరాల రుక్కారావు**

**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే**

**బీ.సీ.విద్యార్థిసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 11

మునగాల:శనివారం నాడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి బర్కత్ గూడెంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాలు రుక్కరావు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి చైతన్యం కోసం కృషి చేశారని కొనియాడారు ఆనాటి కాలంలో బడుగు బలహీన వర్గాల వారికి వారి సతీమణి సావిత్రిబాయి పూలే మొదటి మహిళా టీచర్ గా విద్యాబుద్ధులు నేర్పారని అన్నారు వారి ఆశయ సాధన కోసం పనిచేస్తామని అన్నారు, ఈకార్యక్రమంలో ఎస్.కె రంజాన్, మాచర్ల కోటయ్య, బడేటి సత్యం,షేక్ హుస్సేన్, బూడిద బిక్షం, నారగాని వెంకటేశ్వర్లు, తిరగమగళ్ల వెంకన్న, తదితరుల పాల్గొన్నారు.



# అందోజు సుక్కేశ్వర్ చారికి మాతృ వియోగం

నీలగిరి వార్త /ఏప్రిల్ 11/ నల్గొండ జిల్లా ప్రతినిధి : శంకర్

నాంపల్లి మండల పసునూరు గ్రామానికి చెందిన అందోజు జంగమ్మ వృద్ధురాలు వయసు 80 సంవత్సరాలు మృతి చెందింది. ఈ కార్యక్రమంలో తనయుడు సుఖేశ్వర చారి, ఆల్ ఇండియా విశ్వకర్మ ఫెడరేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రాగిపని ధనంజయ చారి, నాగార్జున చారి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబాలకు వెన్నుదన్నుగా యలమందల

### పేదలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకుల, 25కేజీల బియ్యం పంపిణీ

### పలుచోట్ల ఘనంగా జగదీష్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 11**

: ఆపదలో ఉన్న 20 నిరుపేద కుటుంబాల వారికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం పంపిణీ చేసి ఆ కుటుంబాలకు వెన్నుదన్నుగా ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం నగర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర ప్రెసిడెంట్ గా యలమందల జగదీష్ నిలిచారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన పేద ప్రజలకు సహాయం చేయడం తన బాధ్యతగా యలమందల జగదీష్ నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత్వమని, మానవసేవే.. మాధవసేవ అన్నారు. ఈ సందర్భంగా కైకొండాయిగూడెం పేద ప్రజలు మాట్లాడుతూ.. వేసవికాలం కావడం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కులాలకతీతంగా మా పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యవసర సరుకులు, 25 కేజీల బియ్యం అందజేసి మా కుటుంబాలకు పెద్దన్నగా జగదీష్ అన్న నిలిచాడని ఆయన చేసిన మేలు మరచిపోమని, ఏదో ఒక రకంగా ఆయన రుణాన్ని తీర్చుకుంటామని కుటుంబ సభ్యుల సాక్షిగా హామీ ఇచ్చారు. మా కడుపులు నింపి మమ్ములను ఆదుకున్న జగదీష్ అన్న నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు దీవించారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,జగదీష్ అన్న యువసేన



(వైజెఎస్), స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని బొకేలు, శాలువలతో జగదీష్ ను ఘనంగా సన్మాంచారు. అదేవిధంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టుల మధ్య, నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో, దొడ్డి కొమరయ్య సినిమా కార్యాలయంలో, ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో, విద్యానగర్ కాలనీలో యలమందల జగదీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కైకొండాయిగూడెం గ్రామ ప్రజలు, మీడియా మిత్రులు, స్నేహితులు, నాయి బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బైరవునిపల్లి గ్రామం గ్రంథాలయ ఆవరణం లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి బహిరంగపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దపాక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్ర రాష్ట్రంలో పూణే పట్టణంలో 1927 ఏప్రిల్ 11న జన్మించారు.ఈ దేశంలో ఉన్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ సమాజామాజం కోసం అనునిత్యం ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే. వెనకబడిన జాతులకు విద్యా చాలా అవసరం అని చెప్పి పాఠశాలలు ఏర్పాటు మహిళా విద్య కోసం కృషి చేసినటువంటి గొప్ప మహాత్ముడు అని, ఈ దేశంలో సత్యాన్వేషణ జరగాలని 1873 వ సంవత్సరంలో సత్యశోధకు సమాజం స్థాపించి ఈ సంస్థలో అన్ని కులాల వారు ఉండే విధంగా సత్యాన్ని అన్వేషించే ప్రజలందరి కోసం పోరాటం చేసినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండు సైదులు పెద్దపాక రామదాసు పోలంపల్లి శ్రీను బచ్చలకూర ముత్తయ్య 8 వార్డ్ మెంబర్ పెదపాక నాగేశ్వరరావు పెద్దపాక వెంకటేశ్వర్లు పెద్దపాక నారాయణ సుజేశ్వరరావు కళాకారుడు పెదపాక విజయ్ నూక లింగరాజు తదితరులు పాల్గొన్నారు...



# 40వ డివిజన్లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వెనుకబడిన తరగతుల ప్రజలకోసం జీవితమంతయు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మర్చిపోలేము అని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు జ్యోతిరావు పూలే కమిటీ అధ్యక్షులు చీర భరత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించి ప్రజలకు పండ్లను పంచిపెట్టినారు ఆనాటి కాలంలో భూస్వాములు పెత్తందారులు కుల వివక్షలకు పాటుపడుతున్నందున అట్టి వ్యవస్థను రూపుమాపడానికి అన్ని వర్గాలను సమాంతరంగా ఉండటానికి మహిళా హక్కుల కోసం అనేక ఉద్యమాలు మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహించినారని ఆయన అన్నారు నేటి రోజులలో మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటితరం యువత కృషి చేయాలని ఆయన కోరినారు ఇట్టి కార్యక్రమంలో బీసీ నాయకులు మాచర్ల దీన్, దయాల్,చీర భరత్, వనం కుమార్, మరుపల్ల గౌతమ్,శెట్టి మోహన్, పోలేపాక రాజన్, బాబు, చీర రమేష్, టం టం నరసింహ, కళ్యానపు వెంకటేశ్వర్లు, గోనె మధు, మంద బాబు, మేకల లింగమూర్తి, అడుప శ్యామ్, ఆకుతోట రాజ్ కుమార్ లు ఉన్నారు.



# మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్డులో ఉన్న పూలే విగ్రహానికి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి ప్రస్తుత శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ ,వరంగల్ హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద , శ్రీమతి చాహత్ బాజ్ పాయ్, 20డివిజన్ సీనియర్ కార్పొరేటర్ శ్రీ గుండేటి నరేంద్ర కుమార్, టి పి సి సి డెలికేట్ మెంబర్ టైగర్ నల్లగొండ రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొరవి పరమేష్, తోట హరీష్, గోరంటాల రాజు, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో – ఆర్డినేటర్ సోమ లక్ష్మి, సీనియర్ మహిళా స్టేట్ సెక్రటరీ నాయకురాలు పుష్ప, సిటీ మహిళా ప్రెసిడెంట్ నారగోని స్వప్న కూడా హాజరై పూలే సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావ్ పూలే సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, మహిళల సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు

### మున్సిపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం

### పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

### లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి

**ఏదులాపురం, నీలగిరి వార్త, ఏప్రిల్11:**

ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

**రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణం**

వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం..**

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా



రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు.

**లబ్ధిదారులకు బాసట**

ఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు 40 వ డివిజన్ కార్పొరేటర్. మరుపల్ల రవి జన్మదిన వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలాగిరి వార్త.**

40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి జన్మదిన సందర్భంగా ఉర్సుప్రతాప్ నగర్ లోని తనస్వగృహంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన చేతుల మీదుగా కేకును కట్ చేయించినారు కార్పోరేటర్ మరుపల్ల రవి ఆయురారోగ్యాలతో ఉండి రాబోవు రోజులలో ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు మరింత సేవ చేయడానికి భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కోరినారు ఈ జన్మదిన వేడుకలలో బి ఆర్ఎస్ పార్టీ 40వ డివిజన్ కార్యదర్శి వనం కుమార్ నాయకులు మరుపల్ల గౌతమ్ శెట్టి మోహన్ పోలేపాక రాజన్ బాబు, కుండే రాజు, టం టం నరసింహ, చీర రమేష్,గోనె మధు, కళ్యాణపు వెంకటేశ్వర్లు, ఆకుతోట యుగంధర్ లు ఉన్నారు.కార్పొరేటర్ మరుపల్ల రవి జన్మదిన సందర్భంగా భద్రకాళి అమ్మవారిని ఉర్సుశివాంజనేయ దేవాలయం ఉర్సు బీరన్న స్వామి దేవుళ్లను దర్శించుకుని పూజలు చేసినారు



# సామిల్ కార్మికుల ఒప్పంద వేతనాలను వెంటనే చెల్లించాలి.

### కందిక చెన్నకేశవులుజిల్లా అధ్యక్షులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సామిల్ కార్మికులకు కార్మికుల ఒప్పంద ప్రకారం రెండు సంవత్సరాల కు ఒకసారి పెంచవలసిన కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎన్నిక చెన్నకేశవులు అన్నారు వరంగల్ లో స్వామీ కార్మికుల నిర్వహిస్తున్న నాలుగవ రోజు సమ్మెను ప్రారంభించి కార్మికులను ఉద్దేశించి కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ కార్మికులు తమ రక్తంతో చెమటను చిందించి యాజమాన్యానికి సేవ చేస్తుంటే కనీసం కార్మికుల మౌలిక వసతులు కల్పించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్ట కొడుతూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని తక్షణమే కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచవలసిన కార్మికుల వేతనాలు ప్రకారం ఒప్పందం కుదుర్చుకోవలసిన యాజమాన్యం కార్మికుల పైన చవితి తల్లి ప్రేమ చూపెడుతున్నారని తక్షణమే కార్మికులతో చర్చలు నిర్వహించి కార్మికులకు తగు న్యాయం చేయాలని పలు డిమాండ్లతో కూడిన అంశాల పైన చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి స్వామీ వర్కర్స్ యూనియన్ నిర్మాణ బాధ్యులు తాళ్లపల్లి జాన్ పాల్ ఎండి యాకుబ్ బండారి బిక్షపతి నూనె బాబు పిట్టల ఎ శ్రీనివాస్ ముప్పాల కుమార్ ఎండి ఇస్మాయిల్ మాణిక్యలరావు బం నిద్రపోయిన వెంకన్న బండి శ్రీను బండి రవికుమార్ రంగ బాబు తాళ్ల పెల్లి కుమార్ బోనగిరి యాకయ్య బండి రవికుమార్ తదితరులు తదితరులు ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# జిల్లా కేంద్రంలో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు4వారు మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సవజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి మున్సిపల్ 2వ వార్డు డబల్ బెడ్ రూమ్ ల అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూమ్ ల అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా షేక్ షాదుల్లా ,రామగుల్ల శంకర్, కట్కూరి రామకృష్ణ, ఎర్రోళ్ల మారుతి, ఉపాధ్యక్షులుగా సంగి శ్యామ్, తోకల అనిల్ కుమార్, సింగల్ వార్ బాలాజీ, గూడెపు బాల్ నర్సు, కోశాధికారులు గంజి దామోదర్, శ్యామ్, సలహాదారులు బోదాస్ పెద్ద రాజయ్య, తెడ్డురవి, వడ్ల లక్ష్మయ్య, మంగళ కిషన్, లింగం, షేక్ అహ్మద్, ఈశ్వర్, పాషా, మోచకిరణ్, చంద్రంలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తోకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ షాదుల్లా మాట్లాడుతూ మా మీద అభిమానంతో , మా మీద నమ్మకముతో మమ్ములను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూమ్ వార్డు సభ్యులకు ప్రత్యేకంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. డబల్ బెడ్ రూమ్ వార్డు సభ్యులకు ఏ సమస్య వచ్చిన తమ వంతు బాధ్యతగా పనిచేస్తామని మా మీద నమ్మకంతో మమ్ములను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నుకున్నందుకు రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూమ్ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.





## పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టెలు అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని 47వ వార్డు లో బాలస్తి ప్రశాంత్,దీపిక కూతురు (మౌనిక) ఇంట్లో పరిస్థితి బాగాలేనందున పెళ్లికూతురి మరియు,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టెలు స్వయంగా పెళ్లి కూతురి ఇంటికి వెళ్లి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు,పంపరి లక్ష్మణ్,జూలూరి సుధాకర్,సలీం,చాట్ల వంశీ,జమీల్,చేవెళ్ల రాజు,పిడుగు సాయి బాబు,భూపతి,నర్సల్లా మహేష్,బల్ల శ్రీనివాస్,రాశేఖర్,కర్ణాకర్,పండు శ్రీకాంత్,ఆకాష్ ఉన్నారు.



## మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి జయంతి సందర్భంగా ఘన నివాల్పరించిన, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, వారు మాట్లాడుతూ,సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ,వారికి ఘన నివాళులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు పంపరి లక్ష్మణ్,జూలూరి సుధాకర్,సలీం,చాట్ల వంశీ,జమీల్,చేవెళ్ల రాజు,పిడుగు సాయి బాబు, గంగుల్ రెడ్డి,నర్సల్లా మహేష్,బండారి శ్రీకాంత్,కోటి,బల్ల శ్రీనివాస్, రాశేఖర్,కర్ణాకర్, పండు శ్రీకాంత్,మెహర్ బాబా,గంగాధర్ ఉన్నారు.



## చంద్రగిరి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు పోషన్ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ముత్త సంజన మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలు పిల్లలకు మరియు గర్భిణీ మహిళలకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్పర్సన్ మిరియా, పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్ మంద పద్మ, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడ ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

సామాజిక విప్లవకారుడు జ్యోతిబా పూలేకు ఘన నివాళి

మున్సిపల్ కార్యాలయంలో పూలే జయంతి: అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడిన చైర్మన్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. 19వ శతాబ్దంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. 1848లోనే తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని గుర్తుచేశారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన స్థాపించిన 'సత్యశోధక్ సమాజ్' ఎందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిన పూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి: బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ ఇంచార్జీ పొలాస నరేందర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మహిళా రిజర్వేషన్లలో బీసీలకు సబ్ కోటా కల్పించాలి: వేములవాడలో ఘనంగా పూలే జయంతి వేడుకలుదేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలి.. పూలే ఆశయాలను ప్రభుత్వాలు నెరవేర్చాలి: పొలాస నరేందర్అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రదాత మహాత్మ పూలే: ఘనంగా 199వ జయంతి వేడుకలుఅట్టడుగు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వేములవాడలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. సంఘం ఉత్తర తెలంగాణ ఇంచార్జీ పొలాస నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ.. దేశంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన పూలే ఆశయాలను, సిద్ధాంతాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందాలని పూలే అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీ సంక్షేమానికి జనాభా ధామాషా ప్రకారం నిధులు కేటాయించాలని, నామినేటెడ్ పదవుల్లో, రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించినప్పుడే పూలేకు నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా బీసీల ఆత్మగౌరవాన్ని, హక్కులను కాపాడాలని కోరారు. ఈ వేడుకల్లో బీసీ సాధికారిత సంఘం పట్టణ అధ్యక్షులు తూపుకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, బుర్ర దశ గౌడ్, పిన్నింటి హన్మాండ్లు, మల్లారం లింగంపల్లి దేవయ్య, చింతల కోటి రామస్వామి గౌడ్, కనపర్తి సుధాకర్, కోరుధాల తిరుపతి, కుంభం రవీందర్, చేను హీలపతి, ముద్రకోల లింబాద్రి, ముద్రకోల గణేష్, ముద్రకోల నర్సయ్య, కత్రోజు ప్రభాకర్, రామస్వామి, ఓన్నారపు దేవయ్య, తూం రాజు, ధండ్ల జంపయ్య, ఉడుతల లింగయ్య, గోగి కారి రాజు, వలిగేటి శంకర్, అద్దెంకి సత్తయ్య తదితరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.





# సనుగుల ఘనంగా మహాత్మ పూలే జయంతి వేడుకలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## సనుగుల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు వారి చిత్ర పటానికి పూల మాళలు వేసి నిబాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిభా పూలే11 ఎప్రిల్ 1827లో మహారాష్ట్రలోని పూణేలో జన్మించారు భారతదేశంలోని ప్రముఖ సామాజిక సంఘ సంస్కర్త, విద్యావేత్త మరియు సమానత్వ సాధకుడు. ఆయనను “మహాత్మ” అని గౌరవంగా పిలుస్తారు జ్యోతిభా పూలే చిన్నప్పటి నుంచే ఆయనకు విద్యపై ఆసక్తి ఉండేది. కానీ ఆ కాలంలో కుల వివక్ష ఎక్కువగా ఉండటం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు మహిళల విద్యకు పునాది వేసిన మహానుభావుడు భారతదేశంలో తొలి నాల్లలో బాలికల పాఠశాలను ప్రారంభించారు
తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి మహిళా గురువుగా తయారు చేశారు దళితులు మరియు వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్య అందించారు సామాజిక సంస్కరణలు కులవ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించారుబాల్య వివాహాలను ఖండించారు సత్యశోధక సమాజ్ స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పోరాటం చేషారు సమాజంలో సమానత్వం తీసుకురావడం, కుల వివక్షను తొలగించడం కోసం నిరంతరం శ్రమించారని అన్నారు ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు మేకల పద్మ. కోరెపు శ్రీనివాస్. నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఏగోళం మాధవి, యాస నవ్య, అయేషా, విద్యార్థులు పాల్గొన్నారు




# సుద్దులం తండాలో పశు వైద్య శిబిరం.

**కోటగిరి, ఏప్రిల్ 11, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలం సుద్దులం తాండ గ్రామంలో ఆవు,గేదె జాతి 3 నెలల పైన వయసు గల పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధినిరోధక టీకాల ను స్థానిక సర్పంచ్పం. మౌనిక విజయ్, ఆధ్వర్యంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో పశువులకు టీకాలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనిక విజయ్,పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్, అటెండర్లు భాస్కర్, సతీశ్, గోపాల మిత్ర రాము,నాయకులు మోతీలాల్,అనీల్,పశు పెంపకందార్లు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## శాలువాలతో సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు

## కృతజ్ఞతలు తెలిపిన కార్యవర్గం

వేములవాడ న్యాయవాదుల సంఘం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుస్స దశరథం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, న్యాయవాదుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని, నూతన కార్యవర్గం న్యాయ పరిరక్షణలో మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భానుకృష్ణ, సంయుక్త కార్యదర్శి కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, మారుమొకం అనిల్ కుమార్, కటకం జనార్ధన్, జూనియర్ ఈసి సభ్యులు ఉల్లెందులు అనిల్, వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తి పెంచేందుకు ‘కేసీఆర్ కప్’ బీఆర్ఎస్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## వేములవాడ పట్టణంలో కేసీఆర్ కప్ టోర్నమెంట్ ప్రారంభం

## బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మీనరసింహారావు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శనివారం లిబిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మీనరసింహారావు కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు.పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నీని చేపట్టినట్లు తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, గెలుపు -ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.ముందుగా క్రీడాకారులను చల్మెడ కారు పరిచయం చేసుకున్నారు. నిర్వాహకులు నిమ్మ శెట్టి విజయ్, పెద్ది రాజు లు మ్లాడుతూ టోర్నీలో మొత్తం 14 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. విజేత జట్లకు బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తామని వెల్లడించారు.వేములవాడ రెబల్స్ జం వేములవాడ బ్లాస్టర్స్ ఇరుజట్లు తలపడగా ఇందులో వేములవాడ రెబల్స్ విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వానిక అనిల్ ను మ్యాన్అఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, మాజీ కౌన్సిలర్లు, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు అంజద్ పాషా, సుంకపాక రాజు, మంత సందీప్, పబ్బ మహేష్, కనకయ్య, నాగుల రాము గౌడ్, లింగం రాకేష్, , అసద్, నిమ్మశెట్టి రాజు, దేవరాజు, మెండే రాజు తదితరులు ఉన్నారు.




# ప్రాచీన నాటక కళలు కనుమరుగు కాకుండా ప్రభుత్వం కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట గ్రామం హనుమాన్ దేవాలయం వద్ద శుక్రవారం రాత్రి శ్రీ మహాభారత రంగస్థల కళాకారులచే శ్రీ శ్రీ శ్రీ చిరుతల రామాయణ నాటక కళా ప్రదర్శన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రామన్నపేట గ్రామ సర్పంచ్ పోతురాజు భారతి నగేష్ గ్రామ ఉపసర్పంచ్ బాసోజి వేణు వార్డు సభ్యులు శ్రీమతి తిప్పని లతా శ్రీనివాస్ అలాగే గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు గౌరవ అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ౹ఖఖీ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక అధ్యక్షులు బోల్ల కొమురయ్య చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య సాధు సజ్జన భజన మండలి నిర్వాహకులుమర్రి మల్లేశం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు కనపర్తి హనుమాన్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింగోజు రవీంద్ర చారి లక్ష్మీ కళ సంతోష్ అతికం రాజేశం శంకరయ్య పాలేరు బుర్ర చంద్రకర్ పంజాల రాజు, కొమురవెల్లి ఎర్ర రవి రాజా తదితరులు పాల్గొన్నారు. శ్రీ మహాభారత కళాకారుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు జిల్లా అధ్యక్షులు ఎర్ర దేవరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షులు నాయిని సత్యనారాయణ రెడ్డి కో డైరెక్టర్ సావనపెల్లి శ్రీనివాస్ గ్రామ పుర ప్రముఖులందరూ కలిసి జ్యోతి ప్రజ్వలను చేసి కొబ్బరికాయలు కొట్టి రామాయణం నాటక ప్రదర్శనను ప్రారంభించనైనది. ముఖ్య పాత్రధారులు శ్రీరాముడు బొడ్డు రాములు సీత సిరిసిల్ల శంకర్ లక్ష్మణుడు నేలకొండ అనంతరెడ్డి రావణబ్రహ్మ శ్రావణ పెల్లి శ్రీనివాస్ ఆంజనేయుడు ఎర్ర దేవరాజు సుగ్రీవుడు నాయిని సత్యనారాయణ రెడ్డి అక్షయుడు మునిగంటి లక్ష్మీపతి శూర్పనఖ అక్క పెల్లి శంకర్ మండోదరి ఇల్లందుల తిరుపతి.అనంతరం తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ 9-10-11 తేదీలు అనగా గురు శుక్ర శనివారం వరకు జరుగు శ్రీ మహాభారత రంగస్థల కళాకారులచే శ్రీ శ్రీ చిరుతల రామాయణం నాటక కళా ప్రదర్శన కార్యక్రమమునకు మహిళా సంఘాలు అన్ని కుల సంఘాలు మరియు గ్రామ ప్రజల సహకారం మరియు దాతల సహాయంతో కళ ప్రదర్శనని నిర్వహించడం చాలా ఆనందదాయకం మీ గ్రామ ప్రజలందరికీ మా రాష్ట్ర కమిటీ పక్షాన కళాభివందనములు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను ప్రాచీన నాటక కళలు కనుమరుగు కాకుండా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకోవాలిఅని కళలకు జీవం పోస్తున్న కళాకారుల కుటుంబాలను ఆదుకోనే విధంగా చూడాలని కోరుచున్నాము ప్రజా ప్రతినిధులకు కళాకారులకు సత్కారం రామన్నపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి పోతరాజు భారతి నగేష్ ఉపసర్పంచ్ బాసోజీ వేణు చందుర్తి గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య రామన్నపేట గ్రామపంచాయతీ పాలకవర్గ మండలి వార్డు సభ్యులను మరియు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి నాటక కళామండలి నిర్వాహకులు బొడ్డు రాములు సావన పెల్లి శ్రీనివాస్ ఏ రెడ్డి వెంకట్ రెడ్డి ఎర్ర దేవరాజు నాయని సత్తిరెడ్డి మర్రి మల్లేశం కనపర్తి హనుమాన్లు తో పాటు 25 మంది కళాకారుల ను కళాకారుల వేదిక అధ్యక్షులు బొల్ల కొమురయ్య రాష్ట్ర కమిటీ సభ్యులందరూ కలిసి ప్రజాప్రతినిధులను కళాకారులను ఘనంగా సత్కరించనైనది.







# ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఘనంగా భూమి పూజ కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రం లోని ఇందిరా గాంధీ స్టేడియం ప్రాంగణంలో రూ. 800.00 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఇండోర్ స్టేడియం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా శనివారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు, అదనపు కలెక్టర్ విక్టర్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు టి యు ఎఫ్ ఐ డి సి సహాయంతో అమలుచేయబడుతూ, ఆధునిక క్రీడా సదుపాయాలతో యువతకు ఉపయోగపడే విధంగా రూపొందించబడుతోందని, ఇందులో బ్యాడ్మింటన్ కోర్టులు, స్క్వాష్ కోర్ట్, ఇండోర్ షూటింగ్ రేంజ్, టేబుల్ టెన్నిస్ హాల్, యోగా హాల్, జిమ్నాజియం వంటి సదుపాయాలు ఏర్పాటు చేయబడనున్నాయని అన్నారు.ఇండోర్ స్టేడియం నిర్మాణం ద్వారా ప్రాంతీయ యువతకు ఉత్తమ క్రీడా వేదిక అందుబాటులోకి వస్తుందని, క్రీడా అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.






# జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





ఘన నివాళులర్పించిన ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహనీయుని సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం, విద్యా విస్తరణ మరియు మహిళా సాధికారత కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతల నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన పూలే, తన భార్య సావిత్రిబాయి పూలే ని విద్యావంతురాలిని చేసి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేశారు. చివరగా, పూలే కలలు గన్న వివక్ష లేని సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిత్య జీవితంలో ఆచరణలో పెట్టినప్పుడే మనం ఆ మహనీయునికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని జ్యోతిరావు పూలే కి ఘనంగా నివాళులు అర్పించారు.

## బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ పాలకవర్గానికి సన్మానం శుభాకాంక్షలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన రాపల్లి శ్రీనివాస్ వారి బృందాన్ని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి ప్రతిపక్షానికి వారధిలుగా సరైన పాత్ర పోషించి మీపై ఉన్న బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ అనుక్షణం ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ప్రతి విషయాన్ని చేరవేసే గొప్ప పాత్ర మీడియా అని అన్నారు కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో నాలుగు స్తంభాలలో 4వ ఎస్టేట్ గా మీడియా ఉందని అన్నారు మీడియాను అసెంబ్లీ పార్లమెంట్లలో కవరేజ్ అనుమతిస్తున్నప్పటికీ మా మున్సిపల్ సమావేశానికి అనుమతించకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు రానున్న మున్సిపల్ సమావేశం లో బిజెపి పక్షాన పోరాడి మీడియాను అనుమతించేలా పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ పాలకవర్గశీ, మరియు బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ కుమ్మరి శంకర్, వశీగళ శ్రీనివాస్ మైలారం శ్రీనివాస్ నాయకులు రేగుల మల్లికార్జున్, వైభవ్ బాలరాజు కోల కృష్ణ స్వామి రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం బోనాల శివ వివేక్ రెడ్డి అన్నం నరసయ్య నామాల శేఖర్ గుడిసె మనోజ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## లంబడి తండాలో ఉపాధి కూలీలతో మనాలి ఠాకూర్ భేటీ

సమస్యలు తెలుసుకొని సహాయానికి హామీ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 11 :**

రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ బ్రాహ్మణపల్లి గ్రామంలోని లంబడి తండాను సందర్శించారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న శ్రామికులను ప్రత్యక్షంగా కలిసి వారి పని పరిస్థితులపై అవగాహన పొందారు. ఎండ తీవ్రత మధ్య కష్టపడి పనిచేస్తున్న కూలీలతో మాట్లాడిన ఆమె, పనిలో ఎదురవుతున్న ఇబ్బందులు, అవసరాలు, ఆరోగ్య సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. కూలీల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూలీలకు ఎండ ప్రభావం తగ్గించేందుకు క్యాప్స్ పంపిణీ చేసి ఉపశమనం కల్పించారు. చిన్న సహాయమే అయినప్పటికీఇది వారికి ఉపయోగపడుతుందని కూలీలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నీ వేములవాడ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రారంభించడం జరిగింది ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేములవాడ మాజీ జడ్పిటిసి మ్యకల రవి మాజీ ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు ,మాజీ వైస్ ఎంపీపీ ఆర్సీ రావు సంకేపెల్లి సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్, రుద్రవరం సర్పంచ్ ఉరడి సునీత రాజిరెడ్డి, చంద్రగిరి సర్పంచ్ ముత్త సంజన మహేష్, చింతలఠాణ సర్పంచ్ కుమార్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు, యువజన విభాగం నాయకులు, అన్ని గ్రామాల క్రీడాకారులతో పాటు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.







## ఎదురుగట్ల వాసులకు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేతా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ సర్పంచ్ సోహినేని లహరి కరుణాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పేద ప్రజలకు ఆపన్న హస్త అందిస్తున్న ప్రభుత్వ విప్పు శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ సర్పంచ్ సోహినేని లహరి కరుణాకర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు ఇలాంటి కష్ట కాలం లో సీఎం రిలిఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.





## వివాహ వేడుకకు హాజరైన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మోత్కుపల్లి జలంధర్ కుమారుడి వివాహం శనివారం జరుగగా లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మేకల ఎల్లయ్య కేడీసీసీ మాజీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు ఏనుగుల శ్రీనివాస్, తిప్పని శ్రీనివాస్, చిలక పెంటయ్య, బైరగోని రమేష్, మందాల అబ్రహం, పోతురాజు నగేష్, కపిల శంకర్, దుమ్మ ఆనంద్, పీర్లపల్లి రాజు, గట్టు లక్ష్మీనారాయణ, జలగం ముకుందరావు గంటల లక్ష్మణరావు, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు





## రుద్రంగిలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యువతలో క్రీడా స్ఫూర్తి పెంచేందుకు 'కేసీఆర్ కప్' బీఆర్ఎస్ చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మీనరసింహారావు కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కాసేపు ముచ్చటించారు. గెలుపు ఓటమి సహజమేనని.. క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని క్రీడాకారుల సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో రుద్రంగి మండల అధ్యక్షుడు తిరుపతి సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.










# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ఆసుపత్రిలో 'డి-అడిక్షన్' సేవలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ









**వ్యసనాలను వీడండి - నవ సమాజాన్ని నిర్మించండి**

**వ్యసన రహిత సమాజమే లక్ష్యం.. సమాజం కొరకు ప్రతి ఒక్కరూ చేయి కలపాలి**

**జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర వెల్లడి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మనిషి జీవితం ప్రకృతి ప్రసాదించిన ఒక అమూల్యమైన వరం. కానీ, ఆ క్షణికానందం ఇచ్చే మత్తు పదార్థాల మాయలో పడి ఎందరో తమ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు. ఒక వ్యక్తి వ్యసనానికి బానిసలైతే అది కేవలం వారి సమస్య మాత్రమే కాదు.. ఆ కుటుంబం మొత్తం చీకట్లోకి నెట్టబడుతుంది, సమాజం తన శక్తిని కోల్పోతుంది. ఇలాంటి కష్టాల్లో ఉన్న వారికి ఆశాదీపంలా నిలిచి, వారిలో పరివర్తన తీసుకువచ్చి, తిరిగి సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి జిల్లా కేంద్రంలో 'డి-అడిక్షన్' సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మత్తు కోరల్లో చిక్కుకున్న వారు ఆ చీకటిని వీడి, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, సమాజంలోని ప్రతి పౌరుడు ఈ మార్పులో తోడుగా ఉంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కామారెడ్డి జిల్లా పోలీస్ యంత్రాంగం పిలుపునిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ (వ్యసన విముక్తి) కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం మరియు వివిధ రకాల మత్తు పదార్థాలకు బానిసలైన వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి, వారిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి ఈ కేంద్రం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు డ్రగ్స్ లేని స్వచ్ఛమైన సమాజాన్ని అందించడమే ప్రభుత్వ మరియు పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో అమలువుతున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తున్నామని, ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ మరియు గంజాయి వంటి మహమ్మారుల వల్ల కేవలం తీసుకునే వారే కాకుండా, సమాజం మొత్తం ప్రభావితమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయని, పాఠశాలలు మరియు బహిరంగ ప్రదేశాల్లో భద్రత కరువవుతోందని హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఈగల్ టీమ్' గురించి వివరిస్తూ, ప్రజల నుండి వచ్చే సమాచారం ఈ పోరాటంలో అత్యంత కీలకమని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోవని, సామాన్య ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా రెండో అంతస్తులో డి-అడిక్షన్ సెంటర్ కోసం ప్రత్యేక వార్డును కేటాయించడం, సైకియాట్రిస్ట్ డాక్టర్ వివేక్ కుమార్ పర్యవేక్షణలో చికిత్స అందించడం హర్షణీయమని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది రోగుల ప్రవర్తనను గమనిస్తూ, వారికి మానసిక ధైర్యాన్ని అందించి వ్యసనాల నుండి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ మరియు గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉంటామని, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములమవుతామనికార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞ ప్రజల్లో మరియు అధికారుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఎస్పీ చైతన్య రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ యాదగిరి, ఆర్.ఎం.ఓ, డాక్టర్ రవీందర్ గౌడ్, సైకియాట్రిస్ట్ డాక్టర్ వివేక్ కుమార్, పట్టణ ఎస్.హెచ్.ఓ నరహరి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే తెలంగాణలో ఇంటర్ ఫలితాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 12వ తేదీ, ఆదివారం నాడు విడుదల కానున్నాయి. ఇంటర్ బోర్డు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను ఆవిష్కరించే అవకాశం ఉంది.రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ 12న విడుదల

రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 12వ తేదీ, ఆదివారం నాడు విడుదల కానున్నాయి. ఇంటర్ బోర్డు ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను ఆవిష్కరించే అవకాశం ఉంది.రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 12న ఇంటర్ ఫలితాలు విడుదల కానున్నాయి. మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఫలితాల ఖచ్చితమైన సమయం, వేదికపై పూర్తి వివరాలను శనివారం అధికారికంగా ప్రకటించనున్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఈసారి అత్యంత వేగంగా ఫలితాలను విడుదల చేసేందుకు బోర్డు కసరత్తు చేసింది.ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేయాలనే లక్ష్యంతో, మార్చి మొదటి వారం నుంచే బోర్డు జవాబుపత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించి, ప్రక్రియను వేగంగా పూర్తి చేసింది. గతంలో సాధారణంగా ఏప్రిల్ చివరి వారంలో లేదా మే మొదటి వారంలో ఫలితాలు విడుదలయ్యేవి. ఈసారి మాత్రం గతంలో కంటే ముందుగానే ఫలితాలు విడుదల చేస్తున్నారు.ఫలితాలు త్వరగా విడుదల కావడం వల్ల అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా ముందుగానే నిర్వహించి, విద్యా సంవత్సరం ప్రారంభం లోపే ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. దీనివల్ల విద్యార్థులు ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సులు, డిగ్రీ కోర్సులలో సకాలంలో ప్రవేశాలు పొందగలుగుతారు.

# కామారెడ్డి ప్రగతి పథంలో మరో అడుగు

**39, 40 వార్డుల్లో అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

?కామారెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని 39 మరియు 40వ వార్డులలో పలు నూతన సిసి రోడ్లు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు.?ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.పట్టణంలోని ప్రతి గల్లీలోనూ నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా ప్రణాళికలు రూపొందించామని, 39, 40 వార్డుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు.?గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజల ముంగిటకే అభివృద్ధిని తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.కేవలం మౌలిక సదుపాయాలే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చూస్తున్నామని ఆయన వివరించారు.మాటల ప్రభుత్వం కాదు.. ఇది చేతల ప్రభుత్వం. కామారెడ్డి ప్రజల కష్టాలను తీర్చే బాధ్యత మాది కామారెడ్డి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ఆశయమని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.









# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిని కలిసిన కామారెడ్డి వైశ్య అగ్ర నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, నీలగిరి వార్త:**

నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తను కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానించారు.
సత్కారం - ఆహ్వానంకామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ పట్టణ సంఘం తరపున లక్ష్మీనారాయణ గుప్తను ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం త్వరలో జరగనున్న లివాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలకులి రావాల్సిందిగా ఆయనను సాదరంగా ఆహ్వానించారు కలిసికట్టుగా అభివృద్ధి పథంలోకి
ఈ సమావేశంలో ఆర్యవైశ్యుల అభ్యున్నతి, ఐక్యత మరియు సమాజ సేవపై చర్చించారు. రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజ వికాసం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మరియు పట్టణ స్థాయికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారిలో కైలాస శ్రీనివాస్ రావు(రాష్ట్ర ఉపాధ్యక్షుడు), మొగిలిపల్లి భూమేష్(పట్టణ అధ్యక్షుడు), కంచర్ల లింగం(ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు), శెనిశెట్టి గౌరీశంకర్, శెనిశెట్టి శ్రీనివాస్కొండ బైరెయ్య, గోవింద్ భాస్కర్ , వలపిశెట్టి లక్ష్మీరాజం, అతిమాముల రమేష్, గజవాడ నాగరాజు, దానరపు రాజలింగంఉప్పల హరిధర్, ముప్పారపు ఆనంద్, వలపిశెట్టి భాస్కర్, శ్రీకాంత్ తదితరులు.



# తెలంగాణ బీసీ ప్రజా సంఘం ఆధ్వర్యంలో. ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



శనివారం మహాత్మ జ్యోతిబాపూలే గారి 199వ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లాలో ఓసిటీలోని తెలంగాణ బీసీ ప్రజా సంఘం కార్యాలయంలో జయంతి వేడుకలు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం నాయకులు మహిళా నాయకులు వరంగల్ జిల్లా పలు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం నాయిని భరత్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశయాలు అనుగుణంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అదే విధంగా రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు పెద్ద సంఖ్యలో సీట్లు కేటాయించాలి అని అన్నారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసిసి కార్యదర్శి మీసాల ప్రకాశ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి మరువ లేనిది అని ఈరోజు మహిళలు చదువుకుంటున్నారు అంటే ప్రధాన కారణం జ్యోతిబాపూలే దంపతుల వల్లనే అని అన్నారు బీసీ ప్రజానీకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని బీసీల అభివృద్ధికై నిరంతరం పాటు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు . ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ కార్పొరేటర్ జరితి రమేష్,వాసం సాంబయ్య, సురేష్, రంజిత్, సంజీవ్ కుమార్, గుడికందుల వీరేశం, నాగుల రవి సాగర్ ,కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, బాలినేని సురేష్, ఓని భాస్కర్, చింతకుల అనిల్, బోగి సువర్ణ సురేష్, బీసీ మహిళ రాష్ట్ర కార్యదర్శి చిత్తారి రజిత, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బాసాని సంధ్యారాణి, వరంగల్ జిల్లా నగర అధ్యక్షురాలు తోట సాగరిక , శ్రీ విద్య, గొర్రెకుంట మాజీ సర్పంచ్ జన్ను రేణుక సీనియర్ నాయకురాలు కవిత తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.